


# వర్షంలో ఒక రోజు

"ఇంక భరిద్దాం విసుగు పుడుతోంది" ప్రసాద్ చిరాగ్గా పేక అవతల పారేశాడు. అప్పటికే ఓపికగా నాలుగు గంటలు ఆడి, అలసిపోయిన మిత్రులకు గూడా విసుగు కలిగింది. కాలు బయట పెట్టడానికి వీల్లేకుండా మూడ్రోజుల నుండి కుంభవృష్టిగా వర్షం కురుస్తోంది. స్నేహితులు, సినిమాలు, క్లబ్బులు బాగా అలవాటైన మిత్ర బృందం ఇంట్లోనే కాళ్ళు ముడుచుకు కూర్చోలేక యమయాతన పడుతున్నారు. ప్రసాద్ రమ్మని ఫోను చేయడంతో ఆ వర్షంలోనే రాజారావ్ కారులో అందరూ ప్రసాద్ ఇంటికొచ్చారు. చలి తగలకుండా, వెచ్చదనాన్నిచ్చే దుస్తులు ధరించి, నేతిలో వేయించిన జీడిపప్పులు తింటూ, మధ్య మధ్య కాఫీ, సిగరెట్లు తాగుతూ ఆ నాలుగు గంటలు దాగా ఎంజాయ్ చేశారు. కాని రోజంతా అలా గడపాలంటే కూడ బోరనిపించింది.

రివ్వుమని గాలి వీయడంతో కిటికీ తలుపులు పెద్ద శబ్దంచేస్తూ టపటప కొట్టుకున్నాయి. ప్రసాద్ లేచి లైటువేసి, జల్లుపడకుండా కిటికీ రెక్కలు మూసేసి వచ్చి కూర్చున్నాడు.

జయరాం ఫ్లాస్కులో కాఫీ కప్పుల్లో నింపి, అందరికీ యిచ్చి, తనూ సిప్‌చేస్తూ "ఏం చేద్దాం" అన్నాడు.

"కబుర్లేమయినా చెప్పుకుందాం. మౌనంగా మాత్రం కూర్చోవద్దు. ఈ వర్షాన్ని చూస్తూంటేనా కసలే భయంగా వుంది." రాజారావ్ అన్నాడు. జేబులోంచి సిగరెట్టు ప్యాకెట్టు తీసి అందరికీ అందిస్తూ.

"థాంక్సురా బ్రదర్! ఇప్పుడీ సిగరెట్‌గాని లేకపోతే నాకు పిచ్చెక్కేది. వర్షం వంకతో నౌకరు వెధవలెవ్వరూ ఇంటి ఛాయలకు రాలేదు. నేనూ బయటికి వెళ్ళి తెచ్చుకోలేక తెగ అవస్థ పడ్డాననుకో." గొప్ప కృతజ్ఞతతో అన్నాడు ప్రసాద్.

ప్రసాద్ మాటకి జయరాం చిన్నగా నవ్వి - "నువ్వు కథలు వ్రాస్తావు కదూ!" అన్నాడు ప్యాకట్‌లో మిగిలిన ఒక్క సిగరెట్టూ తీసుకొని వెలిగిస్తూ.

"ఏదో వ్రాస్తాలే. కాని ఏ పత్రికకూ పంపను."

"పోన్లే. పత్రికలకు పంపినా, పంపకపోయినా, అసలు కథలంటూ వ్రాస్తావుగదా! ఇప్పుడీ పాడు ముసుర్ని హాయిగా గడిపే ఉపాయం ఆలోచించాలి మనం. ఈ గదిలో సుఖంగా వెచ్చగా కూర్చొని, ఓ కమ్మని కథ వింటూంటే-యిట్టే గడిచిపోతుంది కాలం. ఏదీ త్వరగా ఏదో ఒకటి ప్రారంభించు. ఊ! క్విక్."

కథలు వ్రాయమంటే తిన్నగా వ్రాయలేడుగాని కథ చెప్పటం మాత్రం బాగా చాతవును ప్రసాద్‌కి. ఈ రోజు మిత్రులంతా అతన్నో రచయితగా గుర్తించి కథ చెప్పమని బలవంతపెట్టడంతో— అతనికికూడా చెపుదామనే హుషారు కలిగింది.

"నేను అరవై ఒకట్లో అనుకుంటా సర్వీసులో జాయినయింది. 'నీ కుద్యోగం చెయ్యవలసిన అవసరమేముందిరా! ఈ బిజినెస్ చూచుకుంటే సరిపోదా' అని ఇంట్లోవాళ్ళు ఎంత మొత్తుకుంటున్నా వినక నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్‌గా జాయినయ్యాను "

"ఏరా వినాలనిపిస్తోందా? ఇంట్రడక్షన్ యివ్వడం నాకు సరిగా చేతకాదు". మధ్యలో ఆగాడు ప్రసాద్.

"ఫర్వాలేదు. ఎత్తుగడ బాగానేవుంది. కానీ అసలు కథలోకిరా త్వరగా. నీ ఉద్యోగాన్ని గురించిన వివరాలట్టే ఇవ్వకు." సూచించాడు రాజారావ్.

"అలాగే" ప్రసాద్ కళ్ళు మూసుకొని కథనం ప్రారంభించబోతూ అందరివైపూ ఒక్కసారి చూచాడు. తన కథ వినడంకోసం ఎనిమిదిమంది మిత్రులు ఆతృతగా చూస్తూ కూర్చోడం అతనికి మంచి ఉత్సాహాన్నిచ్చింది.

"రాజారావ్ కోరినట్లు అసలు కథే చెబుతాను."

ఇలాగే ఆకాశం నెత్తీ నోరూ బాదుకుంటూ భూదేవిని కన్నీటితో ముంచెత్తుతున్న ఒకనాటి రాత్రి. ఆ ఊరికి దూరంగావున్న ట్రావెలర్స్ బంగళాలో పేకాట నిమిత్తం. నేనూ మరో ఇద్దరు మిత్రులూ సమావేశమయ్యాం. టీ సరంజామాతో. నా ప్యూను కోటయ్యకూడ మాతోపాటు బంగళాకి వచ్చాడు. మధ్యాహ్నం మూడింటికి పేకాటలో మునిగిన వాళ్ళం రాత్రి ఏడింటికికూడ తేలలేదు. ఆట మధ్యలో 'టైం చాల అయిందిరా' అని హరిప్రసాద్ గుర్తుచేస్తే వాణ్ణి పేమిద్దరం కసిరాం.

మరి కొంతసేపు ఆగాక "ఎలా' ఇంటి దగ్గర ఆడవాళ్ళు ఖంగారు పడతార్రా! పలావినోట కెదు

తున్నానని చెప్పయినారాలేదు. అయినా మనమిక్కడే పాతుకుపోతే, తిండి మాటేమిటి ? మీరిద్దరికీ ఆకలి కూడ వెయ్యనట్టుందే" సణుగుకున్నట్టుగా అన్నాడు తిరిగి హరిప్రసాద్.

అదోసమస్యా అన్నట్టు నేను కోటయ్యనిపిలిచి, వాళ్ళిద్దరి యిళ్ళకి వెళ్ళి, ఈ రాత్రికి తామంతా టి. బి. లోనే వుండదలుచుకున్నట్టూ, భోజనాదికాలుకూడ అక్కడే ఏర్పాటు చేసుకుంటున్నట్టు చెప్పి రమ్మన్నాను. మా ముగ్గురికీ - మా యింట్లోనే భోజనం తయారుచేసి పట్టుకురమ్మని కోటయ్యను పంపాను. పాపమా ముసలాడు నెత్తిమీద గుడ్డేసుకుని, వర్షంలో తడుస్తూనే మా ఇంటివైపు పరిగెత్తాడు.

అప్పటికే నేను ముప్పయి రూపాయలు ఓడిపోయాను. రాత్రంతా ఆడయినా సరే నా డబ్బు నేను రాబట్టుకోవాలని పట్టుదలగా ఆడుతున్నాను. అలా పదింటివరకూ జోరుగా ఆటసాగింది. ఎవరికీ ఓపిక తగ్గినట్టులేదు; విసుగుకూడా కలుగలేదు. పదిదాటి అరగంట గడిచాక - కడుపులో కరకర మన్నట్టయి. ఆకలి గుర్తుకొచ్చింది.

ఇంతవరకూ కోటయ్య జాడలేదు. నా కా ముసలోణ్ణి మింగేద్దామా అన్నంత కోపం వస్తోంది. ముష్టి ముగ్గురికి వండి కట్టుకురావడానికి యిన్ని గంటలు కావాలా ? ఆ వంటనేది అసలు చేశాడో లేదో ? ఖుత్రంగా తన గుడిసెకెళ్ళి, ముసుగుదన్ని పడుకున్నాడేమో ! అలాగే కనుక జరిగితే - యిక మా ముగ్గురికీ రాత్రి పడత కుడుములే గతి!

ఆట చాలించి కాసేపు ముసలాడి కోసం ఎదురుచూచాం. వస్తున్న అలికిడేలేదు.

ఆకలి తీవ్రతవల్లఆటమీదఉత్సాహంపోయింది. "వాడేవస్తాళ్ళెంద్రా! ఆట ఆపి, ఎదురుచూస్తూ కూర్చుంటే కాలమసలే గడవదు. ఆడుతూనే కూర్చుందాం." నా సద్బోధ వాళ్ళిద్దరి చెవులకి ఎక్కలేదు.

"లాభంలేదు గురూ ! కడుపులో యేమయినా పడేంతవరకూ బళ్ళు కదలవ్". అంటూ నీరసంగా గోడలకి చేరబడ్డారు మిత్రులు.

"అయ్యా !" కోటయ్య తలుపు తట్టాడు.

"బ్రూట్ ! బుద్ధిలేదూ ? మాటంటే అంత నిర్లక్ష్యమా !" తలుపు తీస్తూ యీ మాటలు అనబోయి చటుక్కున నాలుక వెనక్కి తీసుకుని, అచేతనంగా నిలబడిపోయాను.

కారణం కోటయ్య ప్రక్కనే ఓ యువతి !

"నమస్కారమండి" అందావిడ.

చేతులుమాత్రం జోడించి తెల్లమొహంవేసి నిలబడ్డాను నేను.

"ఈ అమ్మగారు చానా దూరంనుంచి వత్తున్నారంటయ్యా ! బెజవాడకి మనూరికీ మధ్య రోడ్డుమీద చానా చెట్లిరిగిపడి, బస్సుపోవటంలేదట. అందుకని బస్సిక్కడే ఆపుజేసిన్రట. ఇంత రేత్రేల కొత్తూర్లో ఎవరింటికయినా ఎల్లి, యిబ్బందెందుకు బెట్టాలా అని యిక్కడికొచ్చినారు". పరిచయం చేయడం పూర్తిచేసి నావైపు భయంగా చూచాడు కోటయ్య.

ఊళ్ళో నిద్రమీద వున్న గృహస్థుల్ని లేపడం ఎందుకని ఊరికి సంబంధం లేకుండా. బాగా దూరంగా ఉన్న ఈ బంగళాకి బయల్దేరి వచ్చిన ఆ యువతికి [illegible] బాగా తెలుసులాగుంది. నేనా తెల్లమొహంతోనే ఆవిణ్ణి పరీక్షించాను.

ఇరవైరెండేళ్ళుండవచ్చు. తెల్లని డ్రస్సులో అప్పుడే విచ్చుకొని. మంచు బిందువులతో తడిసిన లిల్లీపుష్పంలా వుందామె. చేతిలో వేళ్లాడుతున్న పెద్ద హేండ్‌బ్యాగ్ కూడ తెలుపురంగులోనే వుంది. ఆవిడ చాల అందమయినదే. కాని అలాంటి సుందర సుకుమారికి ఇంత మొండిధైర్యాన్నిచ్చిన దేవుణ్ని నిందించకుండా వుండలేకపోయింది నా మనసు.

"జల్లు కొడుతోంది. కొంచెం తప్పుకుంటారా లోపలకొస్తాను."

వెర్రిమొహంవేసుకొని ఇందాకట్నుంచీ ఆవిణ్ణే చూస్తున్నానన్న సంగతి చటుక్కున స్ఫురించింది నాకు. నా తన్మయత్వాన్ని తిట్టుకుంటూ దారి యిచ్చాను.

## స్వాతంత్ర్యం

నేను జీవిస్తున్న ప్రపంచం అంటే నాకు చిరాగ్గా ఉంది. కాని ఆ ప్రపంచంలో బాధపడుతూన్న వారితో నేను వ్యక్తే భావిస్తాను. కొన్ని దురాశలు నాకులేవు. ఈ ప్రపంచంతో రాజీపడి తమకోసం సంపాదించుకున్న కొన్ని చిన్న ప్రత్యేక హక్కుల సహాయంతో నేను నా జీవితాన్ని సాగించాలంటే నాకుబాధగా ఉంది. కాని రచయిత లందరూ కోరే మరో కోర్కె ఉందని పిస్తుంది ! సాధ్యమైన ప్రతి సందర్భంలోనూ. మనశక్తి సామర్థ్యాలు అనుమతించిన మేరకూ, మనలాగా బానిస శృంఖలాల్లో మ్రగ్గుతూన్న వారి తరపున మన వాణిని విన్పించాలి.

'అల్బర్ట్ కేమస్'

నోరెళ్ళబెట్టుకు చూస్తున్న హరిప్రసాద్, మోహన్‌లకి కోటయ్య చెప్పిన మాటలే మరోసారి అప్పగించా. వాళ్ళిద్దరూ, నాలా-ఆవిణ్ణి చూడ్డంవల్ల కలిగిన ఆశ్చర్యాన్ని పైకి కనబడనీయకుండా. ఎంతో వినయంగా ఆమెను కూర్చోమని కుర్చీ చూపించారు. తమని తాము ఇంట్రడ్యూస్ చేసుకుంటూ-ఓ పది నిమిషాలపాటు ఆమెతో ఇంగ్లీషులోనే వాగారు. కాని, కొద్ది సేపట్లోనే ఆమెఇంగ్లీషు వాగ్ధాటికి స్తబ్దైపోయి, ఆమెతో సమంగామాట్లాడే ధైర్యంలేక సంభాషణ తెలుగులోకి మార్చారు. నేనేమో ఈ రాత్రి-ఆవిడీ బంగళాలో వుండగా-మేము ముగ్గురంకూడా వుండిపోదలచడం సమంజసంగా వుంటుందా అనే విషయాన్ని గురించి ఆలోచిస్తూ, మతిపోగొట్టుకొని, అయోమయావస్థలో పడి కొట్టుకుంటున్నాను. వాళ్ళిద్దరు మాత్రం జంకూ గొంకూలేకుండా ఆవిడతో ఎంతో చక్కగా మాట్లాడుతూ ఆమె తాలూకు వివరాలన్నీ తెలుసుకుంటున్నారు. ఆవిడ హైద్రాబాద్‌నుంచి నెల్లూరికి బయలుదేరిందనీ - విజయవాడలో ఈ రాత్రికి స్నేహితురాలింటి దగ్గర వుండి రేపు నెల్లూరు చేరాలనుకుందనీ. ఈ తుఫాను మూలంగా మధ్యలో యిలా చిక్కుపడి పోయిందనీ మా కర్థమయింది.

"మిస్ ! మే ఐ నో యువర్ నేమ్ ?" హరిప్రసాద్ అర్థించాడు.

ఆ అందగత్తెకు తగినట్టుగానే పేరు కూడా వుండాలి భగవంతుడా అని అనుకుంటూ, పేరు వినడంకోసం చెవులు రిక్కించాను.

"సునీత!" సన్నని మృదువైన కంఠంతో తన పేరు చెప్పి, నావైపు నవ్వుతూ చూచిందామె !

"మీరేమీ మాట్లాడ్డంలేదు. మౌనంగా కూర్చున్నారు. ఏమాలోచిస్తున్నారు ?"

అబ్బే ! ఏంలేదు. మీకేమయినా యిబ్బందిగా వుంటుందేమో యిక్కడనీ."

"ఇబ్బందేముందీ ?"

"మేం ముగ్గురమూ ఈ రాత్రికి ఈ బంగళాలోనే వుండదలచాం."

ఓహో ! అందుకా. నిరభ్యంతరంగా వుండచ్చు మీరు. నాలుగు గదులున్నాయిగదా ! ఒకటి నే నుపయోగించుకున్నా. మిగిలిన మూడూ మీకు సరిపోతాయి. ఏ మంటారు హరిప్రసాద్‌గారూ !" సునీత్ తన్నా విధంగా అడగడమే వాడికదో గొప్పగా తోచి. ఆనందంతో తబ్బిబ్బవుతూ "ఎస్! దేర్ ఓంట్ బి ఎనీ డిఫికల్టీ, మేడమ్ !" అన్నాడు. మోహన్ కూడా వంతపాడాడు.

వచ్చి పావుగంటయినా గడవకముందే అంత చనువుగా, చొరవగా మాట్లాడే ఆమెతీరు చూస్తే నా కాశ్చర్యంకలిగింది, నా కసంతృప్తి కలిగిస్తున్న విషయం ఆమె అంత నిర్భయంగా వుండడం. అందరమ్మాయిల్లా బెదురుచూపులుచూస్తూ, సహాయాన్నర్థిస్తూ వచ్చివున్నట్లయితే, నా ప్రాణాలొడ్డి అయినా ఆమెకు కావలసిన సహాయంచేసి వుండేవాణ్ణి. బెంగ, భీతిలాంటివేమీ కనబర్చక, ఊరిచివర ఈ బంగళాలో-ఒంటరిగా, ముగ్గురుమగాళ్ళతో ఏ అరమరికలూ లేకుండా, స్నేహపూర్వకంగా, మాట్లాడే ఆమె ధైర్యానికి నాకు కోపమొచ్చింది. ఆ అర్విప్పల్లాంటి కళ్ళల్లో దిగులుగాని, భయంగాని ఏ కోశానా కనిపించడం లేదు. నా భావాలన్నీ నా మొహంలో చదివేసిందాన్లా-ఆమె నన్నూరికే వుండనియ్యక, తనే కల్పించుకొని మాట్లాడుతూ. నాలో సన్నగా రగులుతున్న కోపాన్ని చల్లబరుస్తోంది. సునీత స్నేహమయి. నిష్కల్మష హృదయ అనే భావం నెమ్మదిగా చోటు చేసుకుంది నాలో. ఆ చలాకీతనం, ఆ చమత్కారపు మాటలు. ఎంతో ముచ్చటయింది నాకు.

ఓ గంటసేపు మేం నలుగురం చాలా ఫ్రీగా మాట్లాడుకున్నాం. నేను వాచీ చూచి, 'పదకొండున్నరయింది - భోంచేద్దాం అన్నా.

"నాకీ పూట ఏమీ తినబుద్ధి కావడం లేదు.

పంకోచంతో కాటేజు గదిలోంచి వెళ్ళబోయింది.

"అప్పే! మీ రెళ్ళిపోవడానికి వీల్లేదు. మన నలుగురికీ సరిపోతుంది భోజనం. మీ కభ్యంతరం లేకపోతే మీరే వడ్డించండి. సంతోషంగా తింటాం. అవిగో అక్కడ విస్తళ్ళుకూడా వున్నాయి."

"సరే! ఒక్క నిమిషంలో డ్రెస్ మార్చుకొని వచ్చేస్తానుండండి." అంటూ తూనీగలా వడుగెత్తింది.

"టూయాక్టివ్" మోహన్ మెచ్చుకోలుగా అన్నాడు. నాకంతకు ముందు అవిడమీద కలిగిన ఏవగింపు చిరాకూ ఎలా అంతరించాయో తెలియదు. ఓ మంచి స్నేహితురాలు యిలా తలవని తలంపుగా, లభించినందుకు చాలా సంతోషమయింది.

సునీత తల తుడుచుకుంటూ వచ్చింది. "నేను గమనించుకోలేదు. బాగా తడిసి పోయానండీ" వెంట్రుకలు జారుముడి వేసుకుంటూ అంది సునీత.

పసుపురంగు ఎంబ్రాయిడరీ చేసిన పుల్‌వాయిల్ చీర- అదే రంగు చోళీ. అసలే పచ్చగావుందేమో ఆ లైట్లకాంతిలో మరింత పచ్చగా, మిసమిసలాడిపోతూ.

"అద్భుత సౌందర్యవతి" అని మేమంతా మనస్సుల్లోనే ఏకగ్రీవంగా అంగీకరించేట్లు చేసింది. అంత పల్లెటూళ్ళోనూ ఎలక్ట్రిసిటీ వుండడంవల్ల, ఆ లైట్ల కాంతిలో సునీత అందచందాలు మరింత మెరిసిపోతూ మా కళ్ళను చెదరగొట్టాయి.

చక చకా భోజనం వడ్డించింది.

అందరికీ సర్వుచేస్తూ తనూ తినడం ప్రారంభించింది. చదువుకున్న అమ్మాయి, అందులోనూ గొప్పింటి బిడ్డ గనక అయితే తినడంలోకూడా నాజూకుతనం. అందం కనిపిస్తాయి. చిలకలా కబుర్లు చెబుతూ, చాలా నెమ్మదిగా తింటోంది ఆవిడ.

"ఏమిటి ప్రసాద్‌గారూ! అన్నం వడ్డించమంటారా?" మంత్రముగ్ధుడిలా ఆమె మాటలు వింటున్న నేను మారు వడ్డించుకోవడం మరిచి, ఖాళీ విస్తరినే తడుముతున్నాను. సునీత అంత ఆదరంగా పల్కరించడం నా కెంతో ఆనందం కలుగజేసింది.

కొసరి కొసరి వడ్డించి, మాచేత ఏమీ మిగల్చకుండా తినిపింపజేసింది.

"రేపిదే వేళకు దాదీ దగ్గరకు చేరుకోవా లనుకున్నాను... ఈ రోజు ఇక్కడిలా చిక్కుబడిపోయాను" దిగులుగా అంది.

"డోంట్‌వర్రీ మేడమ్! మీకేం యిబ్బంది కలుగకుండా, రేపు బస్సెక్కించేంత వరకూ. జాగ్రత్తగా చూచుకునే భారం నాది" అన్నాను నేను కంఠంలో ఎంతో భరోసా కనబరుస్తూ.

"థాంక్స్! ఒంటరిగా యిక్కడెంత యిబ్బంది పడవలసి వస్తుందో అనుకున్నాను. నాకీ ప్రాంతమే క్రొత్త. మరెవరి యిళ్ళకూ వెళ్ళకుండా, తిన్నగ యిక్కడికే వచ్చేయడం మంచిదయింది. మీ అందరి ఆదరణ లభించడం నా అదృష్టం" కళ్ళు అంత అందంగా మెరుస్తాయనే సంగతి సునీత కళ్ళను చూచాకనే నాకు తెలిసింది.

అంతకు పదింతలు మా అదృష్టమనుకున్నా— ఆవిడ కళ్ళల్లోకి చూస్తూ. ఈ స్నేహశీలి, మృదుభాషిణితోడి సాన్నిహిత్యం ఈ రాత్రితోనే అంతం చెయ్యకు భగవాన్ అని దేవుణ్ణి ప్రార్థించాను. ఎందుకలా ప్రార్థించాలని పించిందో మరి నాకు.

"ఊ! చాలా ప్రొద్దుపోయింది. ఇంక పండుకోండి, గుడ్‌నైట్! కోటయ్యా! నువ్వు కూడా భోంచెయ్యక ముందు అయ్యగార్లకి పక్కలు వేసెయ్. వస్తానండీ. ప్రొద్దున్నే నేనే వచ్చి మిమ్మల్ని లేపుతాను" మరోసారి చిరునవ్వుతో గుడ్‌నైట్ చెప్పేసి తన గదిలోకెళ్ళి పోయింది సునీత.

సునీతను గురించి, మా ముగ్గురికీ చాలా చాలా మాట్లాడుకోవాలనిపించింది. అది అది అలసిపోయామేమో, సుష్టుగా భోంచెయ్యడంవల్ల కళ్ళు మూతలు పడుతున్నాయి, "మీకా గదిలో పక్కవేశానండీ అయ్యగారూ!" అంటూ కోటయ్య పిలవడంతో-మిత్రులిద్దరినీ పడుకోమనిచెప్పి, నా పక్క దగ్గర కెళ్ళిపోయాను.

* * *

ఫెళఫెళమంటూ ఉరిమిన ఉరుముతోబాటు, మెరుపుకూడా తళుక్కున మెరిసి, కిటికీగుండా దూసుకొచ్చి, నా కళ్ళను తాకి చక్కాపోయింది. ఉలిక్కిపడి నిద్రలేచి. అంత పెద్దగా ఉరిమింది గాబట్టి, ఎక్కడో తప్పకుండా పిడుగుపడే వుండాలని అనుకున్నాను.

ఇంత పెద్దగదిలోనూ నేనొక్కణ్ణే. తుపాను చేస్తున్న రొద నాకు భయాన్ని కలిగిస్తోంది. కీచురాళ్ళ గీ పెడుతున్న ధ్వని. కోటయ్య గురక. ఈదురుగాలి మూలుగు - ఆ నిశీధిలో నా గుండెలు పీచుపీచుమనేలా చేస్తున్నాయి. చాలనాళ్ళుగా ఒంటరి జీవితానికి అలవాటుపడ్డ నాకు. యిన్నాళ్ళులేని ఆ ఒంటరితనమంతా, ఈరోజు ఈ బంగళాలో, ఈ గదిలోనే కనుపించినట్లయి- మా స్వంతవూర్లో మా ఇంటి మీదకి ధ్యానమళ్ళింది.

లేచి లైటువేసే ఓపికలేక, ఆ చీకట్లోనే తలగడ దగ్గర తడిమి, సిగరెట్టుతీసి వెలిగించాను.

అంతకుముందు, మూడుగంటల్రకిందట జరిగిందంతా జ్ఞాపకమొచ్చింది. నా గదికి ప్రక్కనున్న గదిలోనే సునీత పడుకొని వుందనే విషయం గుర్తుకొచ్చింది. నిద్రావస్థనుండి పూర్తిగా తేరుకోకపోవడంవల్ల నాకు సునీత విషయం వెంటనే గుర్తుకొచ్చింది కాదు.

ఆడది, నవయవ్వని- ముగ్గురు మగాళ్ళతోబాటు ఈ బంగళాలో- ఎంత ధైర్యం!

సునీత ధైర్యాన్ని నేను హర్షించలేకపోయాను. అలాగని ఆ అమ్మాయిమీద నాకు అసహ్యంకూడా కలగటంలేదు. ఏం చెలాకీతనం! ఎంత కలుపుగోరుతనం!! ఆ నవ్వే పెదవులు. మాటిమాటికీ ఉత్సాహంతో రెప్పలల్లార్చే ఆ కళ్ళు, కల్లాకపటం లేని మనిషనిరుజువుచేస్తున్నాయి. అందుకేఅందరూ తన లాంటివాళ్ళనే అమాయకత్వంలో - ఉహూఁ అది అమాయకత్వం అని అనుకోడానికిక్కూడా వీల్లేదు. నిర్మలమైన హృదయం ఆమెది. అందుకే ఎలాంటి శంకా లేకుండా ఈ రాత్రి యిక్కడ గది పేద్దామని వచ్చింది.

సిగరెట్టు పూర్తిగా కాలి వేలు చురుక్కుమనడంతో ఆలోచనలనుంచి తేరుకుని, నిద్రపోదామని ప్రయత్నించాను. కాని యెంతసేపు ప్రార్థించినా నిద్రాదేవికి నా మీద దయ కలగటంలేదు. మొదలూ చివరాలేని ఊహలు నా బుర్రలో గిరికీలు తిరుగుతూ



నా మనస్సుని గజిబిజి చేస్తున్నాయి. వాటన్నిటికీ మూలాధారం సునీత అని నాకు తెలుసు.

సునీత!...ఆ అమ్మాయి ఎవరైతే నాకేం? అవసరం కొద్దీ యీ బంగళాకొచ్చింది. తెల్లవారగానే తన దారిని తాను పోతుంది. నిద్రమానుకుని ఆ అమ్మాయిని గురించి ఆలోచించాల్సినంత అవసరం నాకేమిటి?

ఏమయినా ఆ అమ్మాయి చాల తప్పు పని చేసింది. ఏ ప్రెసిడెంటుగారి యింటికో వెళ్ళి వుంటే, చాల యిదిగా చూచుకొనేవాళ్లు వాళ్ళ ఆడంగులు. మన సంప్రదాయం, సంస్కృతీ దృష్ట్యా చూస్తే చాల పెద్ద తప్పు చేసిందనే అనిపిస్తోంది. సునీత తప్పిదాన్ని నా మనస్సు ఎత్తి చూపుతున్నప్పటికి హృదయం మాత్రం దాన్ని క్షమిస్తోంది.

అందమైన అమ్మాయి! పుష్టిగా, ఆరోగ్యంగా, వెన్నముద్దలా వుంది!

ఓ పల్లెటూరి పడుచు యిలాగే దారితప్పి ఏదో ఊరు చేరితే, పెద్దమనుషుల్లా ఆదరించిన ఐదుగురు కిరాతకులు - రహదారి బంగళాలో ఆమెని......

.....................

ఆ పాడు సంఘటన నా కళ్ళముందు మెదలడంతో వణికిపోయాను. ఆ చలిలోనే చిరుచెమట్లు పట్టాయి. ఛీ! నా కిప్పుడే గుర్తుకు రావాలా!

మేం ముగ్గురం సత్పురుషులం కాకపోయినా మానవులం. మానవత్వం ఇంకా చావలేదుమాలో. అంచేత సునీతేకాదు, అలాంటివాళ్ళు రోజుకొకళ్ళొచ్చినా, సురక్షితంగా యిక్కడుండి, వెళ్ళగలరు.

వరండాలో చలికికాబోలు రెండు పిల్లులు బావురుమని అరుస్తున్నాయి. ఆ అరుపుకి నాగుండె ఝల్లుమంది. వెధవ పిల్లులు. పగలంతా సన్నగా, ముద్దుగా మ్యావ్ మ్యావ్ మంటూంటాయి. అర్ధరాత్రివేళ యివేం అరుపులో భయంకరంగా అరుస్తాయి.

సునీత వాళ్ళ డాడీకి ఒక్కతే కూతురేమో! ఎస్టేట్కి వారసురాలై యుండవచ్చు.

సునీత ముద్దుల కూతురు! బహుశా తల్లి వుండి వుండదు.

నన్నెవరయినావచ్చి "వెధవాయ్, ఏం రోగంరా నీకు యింత పిచ్చిగా ఆలోచిస్తున్నావ్?" అని తంతే బావుణ్ణు.

పువ్వులా, అపురూపంగా పెంచుకున్న బిడ్డ, దిక్కు మొక్కులేనిచోట నలిగి...

నన్నుచూచి నేనే ఝుఝుసుకుని, శాలువా తల మీదికి లాక్కుని, కళ్లు గట్టిగా మూసుకున్నాను. వికారాకారాలు ధరిస్తున్న ఊహలు నన్నొదలనన్నట్టుగా, నా కళ్ళకీ ముసుగుకీ మధ్య జాగా ఏర్పరచుకొని లోపల్లోపలే సుడులు తిరుగుతున్నాయి.

నేను చాలా మంచివాణ్ణనే నమ్మకం నాకుంది. స్త్రీని గౌరవించడం తప్ప మరో విధంగా భావించడం నాకు తెలియదు. నామీద నాకున్న నమ్మకాన్ని పోగొట్టుకునే పరిస్థితులు నే నెప్పుడూ తెచ్చుకోను. కానీ...వాళ్ళిద్దరూ...?

హరిప్రసాద్, మోహన్లు నా తత్వానికి సరిపోయే వ్యక్తులు గాబట్టి వాళ్ళతో బాగా స్నేహం చేశాను. వాళ్లెలాంటి వాళ్ళో నాకు బాగా తెలుసు. కానీ వాళ్ళిద్దర్ని గురించీ నాకు క్షుణ్ణంగా తెలుసు అనే భావన యిప్పుడు నాలోలేదు. ఇద్దరిలో ఎలాంటెలాంటి లోపాలున్నాయో వెదకడం ప్రారంభించానిప్పుడు.

హరిగాడు తన పర్సనాలిటీ చూసుకుని మహా

## విద్యా సంస్కృతులు

మనిషికి చేప నిస్తే వెంటనే తినేస్తాడు. మనిషికి చేపలుపట్టడం నేర్పితే శేష జీవితమంతా అతడు తింటాడు.

ఓ సంవత్సరం ముందుగా మీ రాలోచి స్తే విత్తునాటండి.

పదిసంవత్సరాలకు ముందుగా ఆలోచిస్తే మీరు చెట్టును నాటండి.

వందసంవత్సరాలకు ముందుగా ఆలోచిస్తే ప్రజలను విద్యావంతులను చెయ్యండి.

విత్తు వేయడంద్వారా ఒక్కసారే మీకు ఫలితం దక్కుతుంది.

చెట్టువేస్తే మీ పదింతల ఫలితం దక్కుతుంది.

ప్రజలను విద్యావంతులనుచేస్తే మీరు వందరెట్లు ఫలితాన్ని సాధిస్తారు.

(కువాన్-ట్జు
క్రీ. పూ. 4-3 శతాబ్దాల నాటిది)

మురిసిపోతాడు. తను పెళ్ళయినవాడని తెలిసి కూడా తనంటే పడిచచ్చే లేడీ ఫ్రండ్సు యిప్పటికీ ఎంతోమందున్నారని, తనకోసం ప్రాణాలివ్వడానికి కూడా వాళ్లు సిద్ధమేననీ ఏమేమో నాకు వినే ఆసక్తి లేకపోయినా, నా ముందు కోసేస్తూ వుంటాడువాడు.

—శే

ఇహ మోహన్గాడు ఆడవాళ్ళగాలి సోకి బాలు-ధన్యుణ్ణయిపోయినా నంటాడు.

సునీత గదిలో అడుగుపెట్టింది మొదలు వెళ్ళే వరకూ ఒకటే వాగుడు...నేనేమో ఆవిడ వచ్చినందుకు బాధపడుతోంటే, వాళ్ళిద్దరూ ఆమెతో ఎంతో స్వీటుగా మాటి మాటికీ థ్యాంక్సు చేయించుకుంటూ మాట్లాడారు. వాళ్ళకంత వాక్చాతుర్యముందన్న సంగతి నాకప్పుడే తెలిసింది.

సునీత భోంచేసి వెళ్ళిపోగానే హరిగాడు అంత గట్టిగా ఎందుకు నిట్టూర్చాడో! పైగా ఆమె శరీరం మీద కామెంటు చెయ్యబోయి, 'నోరుముయ్యరా వెధవా' అని నేను కసిరేసరికి ఊరుకున్నాడు. ఆ కళ్ళేచాలు; స్వర్గాన్ని చూపిస్తాయి అంటూ పంత పాడబోయాడు మోహన్. వాడిమొహం, కళ్ళేమిటో స్వర్గమేమిటో! తను చాలా పొయిటిక్గా ఆలోచిస్తానని వాడి నమ్మకం. వాడి బుద్ధిలాగే కవిత్వం కూడా వక్రగతుల్లో పోతుంది.

శివమ్మ అనే ఆ అమ్మాయిని సజీవంగా హత్య చేసిన ఆ ఐదుగురు రాక్షసులూ పెద్ద ఉద్యోగస్తులేనట!...

పశంతప్పి ఆలోచిస్తున్న మనస్సును కంట్రోల్ చెయ్యడం ఎంతకీ సాధ్యపడలేదు నాకు.

పొడుగాటి, పెద్ద కిటికీలు రెండూ ధన్ ధన్మని గట్టిగా కొట్టుకుని తాత్కాలికంగా నా మనస్సుకు విశ్రాంతి నిచ్చాయి. కిటికీ రెక్కలు మూసివేద్దామని మెల్లగా మంచం దిగి కిటికీవైపు నడిచాను. తల నిటారుగా ఎత్తిచూచే ధైర్యం లేదు. కిటికీలోంచి ఆ చీకట్లో కనబడే పొదలూ, చెట్లూ జుట్టు విరబోసుకున్న దెయ్యాల్లా అవుపించి హడలకొడతాయని భయం!

నా పిరికితనానికి నవ్వుకుంటూ కిటికీకి దగ్గరగా వెళ్లాను. వరండాలో లైటు వెలుతురు పడుతోంది. ఆ వెలుతురు - వాళ్ళిద్దరూ పడుకున్న గదిలోని లైటుది. వీళ్ళు లైటెందుకు వేసినట్టు?

వేసిన లైటు ఆఫ్ చేస్తారేమోనని ఓ పది నిమిషాలు అలాగే నిలబడి చూచాను. ఎవరూ ఆర్పలేదు.

మనుషులంతా మంచివాళ్ళేనుకోవడం ఎంత పొరపాటు! ఏ వెధవ లేచాడో! రోగ్స్! వాళ్ళ కసలు నిద్రపడుతోందా?

మన ఆనందమునకు పరమావధి పూర్ణారోగ్యము, నిరోగమయిన శరీరము ఆనంద నిలయము. వ్యాధిని ప్రేరేపించు శక్తులు అనంతము- వాటితో పోరాడి గెల్చుటకు

# అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)

హెడ్డాఫీసు: మారుటేరు, ప.గో.జిల్లా, (ఆం.ప్ర)

వారి మందులు పూర్తిగా ఆధారపడదగినవి. వెంటనే వ్రాసి సుఖింపుడు.

బ్రాంచిఆఫీసు: విజయవాడ, బీసెంట్రోడ్డు, L.I.C. ఆఫీసు ఎదురుగా.

ఇన్ని అనుమానాలతో సతమతమవడమెందుకు! ఓసారి సునీత గది దగ్గరకువెడదాం అనిపించింది. కాని ఆమె నన్ను అపార్థంచేసుకుంటేనో!

నేనలా ఆలస్యంచేయడంప్రమాదకరం. పాపం సునీత ఏంచేస్తుందో. వాళ్ళిద్దరూ ఆమెని......

పోనీ వాళ్ళ గదికే వెళితే... కాని సునీత గది తర్వాతనే వాళ్ళగదివుంది.

ఇలా జాగరణచేయడంవల్ల సునీత మాట ఎలా వున్నా, ముందు నాకు పిచ్చెక్కేలా వుంది.

గుమ్మాని కడ్డంగావున్న కోటయ్యని తాకకుండా నెమ్మదిగా నడిచి సునీత గదిముందు కొచ్చాను.

తలుపు గడియవేసి వున్నట్లనిపించలేదు. తలుపు సందుల్లోంచి చూద్దామనుకున్నాను గాని, ఆ క్షణాన నా బుర్రకొచ్చిన జ్ఞానంతో పని చేయడంవల్ల ఆ ప్రయత్నంనించి విరమించుకున్నాను.

ఒక ప్రక్కపలి, మరోప్రక్క అనుమాన పిశాచం-రెండూకలిసి నన్ను విపరీతంగా వణికేట్టు చేస్తున్నాయి. అప్పటికే కాస్త మొండిబారానేమో, కిటికీ దగ్గరికి నడిచాను. ఈ కిటికీలోంచి చూస్తే చాలు. నాకు జవాబు దొరుకుతుంది. మెడసాచి. లోపలికి చూడబోయాను.

ఎవరిదో బలమైన చెయ్యి నా మెడమీద పడి తలను కిటికీనుండి యిటువైపుకి త్రిప్పింది.

'రాస్కెల్! నువ్విలాంటి పీచుడవని మొదట్నించీ అనుమానిస్తూనే వున్నాను. ఎంతకు తెగించావురా పశువా?" నా మెడను అటూ యిటూ ఊపుతూ హర్శిప్రసాద్ గర్జించాడు.

నా అనుమానం నిరాధారం కాదు. వీ డుపయోగించుకుందా మనుకున్న అవకాశం కాస్తా నా వల్ల తప్పిపోవడంవల్ల, నా ముందు పట్టుబడిపోవాల్సొస్తుంచిన్న సిగ్గుతో. (వెధవ కింకా సిగ్గు కూడా ఎందుకో) యిలా స్టంటు చేస్తున్నాడు.

"అసలు నిన్ను తందామని బయల్దేరానురా నేను. భలే దబాయించేస్తున్నావే! ఆవిడ కాళ్ళమీద పడి క్షమార్పణ చెప్పుకోరా రాస్కెల్!" వాడి పట్టునుంచి నా మెడ యివతలకు లాక్కుని - వాడి రొమ్ములమీది చొక్కాను గుప్పిట్లోకి తీసుకుని కదలనివ్వకుండా నుంచోబెట్టాను.

"నువ్వు లైటెంతకీ తీయకపోతే - అప్పుడే కలిగింది నాకు సందేహం. ఒంటరిగా వచ్చింది గదా అని చవగ్గా ఉపయోగించుకుందామనుకున్నావుగదూ చంటినాన్నా! సమయానికి నేను రాకపోతే ఏం చేసివుండేవాడివో ఆమెని!"

వికటంగా నవ్వాడు హర్శిప్రసాద్. "ఎంత చక్కని కథల్లావ్! కిటికీలోంచి దొంగలా తొంగి చూస్తూ, సమయంకోసం కాపుగాస్తున్న నీవు... థూ నీ బ్రతుకు తగలడా!"

ఏం వాగావ్!

ఇంత దుర్బుద్ధులున్నందుకు చివరికి పురుగులు పడి ఛస్తావ్, బాగుపడవ్" ఇంతింత అబద్ధాలాడుతున్నందుకు నీ నాలుక తెగ్గొయ్యొచ్చు. ముచ్చు వెధవా! నువ్వు కళ్ళతోనే ఆమెను తినెయ్యడం గమనించాను. అందుకే నిద్రకాసి మరీ నిన్ను పట్టుకున్నాను. మర్యాదగా తప్పు ఒప్పుకో. లేకపోతే ఆమె నిప్పుడేలేపి. నీబ్రతుకు బట్టబయలు చేస్తాను."

నా ఆవేశం అవధులు దాటింది వాడా విధంగా కూస్తుంటే ఎలా వూరుకునేది? వాడికన్న పొట్టివాణ్ణి అయినప్పటికీ వాణ్ణి అమాంతంగా వంగదీసి "ఏం ఒప్పుకోవాలిరా? చెప్పు! చెప్తావా? తన్ననా?" అంటూ దబదబా నాలుగు గుద్దులు గుద్దాను. తన నేరాన్ని దాచుకుంటూ. నామీద యింత అభాండం వేస్తున్న ద్రోహిని వదిలిపెట్టగూడదు.

హర్శిప్రసాద్ సింహంలా నామీద లంఘించాడు. మే మిద్దరం. మా హోదాలను. చదువునూ, సంస్కారాన్ని అవతలకునెట్టి ఆ అర్ధరాత్రివేళ. వరపుజల్లులలో నాని తడితడిగా వున్న ఆ వరండాలో ఒకరిమీద ఒకరం కలియబడ్డాం. వీలయితే రెండోవాణ్ణి చంపెయ్యాలన్నంత కసి యిద్దరికీ వుంది

మా యిద్దరి మెడలమీద చెళ్లు చెళ్లున దెబ్బలు పడ్డాయి. ఆశ్చర్యంతో మా పట్లు సడలించుకుని తలలెత్తాం.

"మీరు మనుషులేనా? ఒరేయ్ హరిగా? నీవు లైటేయగానే నాకు మెలకువ వచ్చింది. నీ కంటే ముందే ఈ మృగం కాచుకొని వున్నాడన్నమాట!" మోహన్‌గాడి ఈమాటలతో నాతల తిరిగిపోయింది. పరిస్థితి యిలా ఎదురు తిరుగుతుం దనుకోలేదు.

"నోర్మూయ్యరా యిడియట్! నువ్వెందుకొచ్చావసలు?"

"ఏం. ఛాన్సు తప్పిందనా ఏడుస్తున్నారు?"

"షటప్! సిగనేది ఏమయినా మిగిల్తే వాగకు" అరిచాడు ప్రసాద్

మోహన్ మా యిద్దర్నీ దోషుల్ని క్రింద జమకట్టి మాట్లాడుతున్నాడు. మరీ మరీ రెచ్చగొడుతున్నాడు. చివరికి మా యిద్దరికన్నా చిన్నవాడైన వాడి ఎర్రని బుగ్గలు కందిపోయేలా చెరొకటీ తగిలించాం.

"ఒరేయ్! మీ రక్తం కళ్ళజూస్తాను!" మోహన్ రొప్పుతూ మా యిద్దరి మీద కలియబడ్డాడు.

"చాల్చాలు ఆగండి!"

ఆటోమాటిక్‌గా మా ముగ్గురి పట్లూ సడలిపోయాయి. దూరంగా జరిగి బట్టలు సరిచేసుకుంటూ, తలలొంచుకుని నిలబడ్డాం.

సునీత గట్టిగా కళ్లు నులుముకుంటూ మా దగ్గరగా వచ్చింది. అప్పటివరకూ గాఢంగానిద్రపోయినట్లు ఉబ్బరించి వున్న ఆమె ముఖం. మత్తుగా వున్న కంఠం తెలుపుతున్నాయి.

విచిత్రంగా మా వైపొకసారి చూచి "ఇంత హీనంగా తయారయ్యారేమిటి? మీ రంతా గ్రాడ్యుయేట్స్ కదూ!" అంది.

సునీత తెలివితక్కువగా ప్రశ్నించింది. నేను పోస్టుగ్రాడ్యుయేట్‌ను కూడ. అయితే మా చదువు మాకు కళ్ళెం వెయ్యగలదా? ఎంత చదువుకుంటేనేం. అన్నీ విడిచి కుక్కల్లా కాట్లాడుకోవడానికి తయారయ్యాం.

సునీత రెప్పవాల్చకుండా అలాగే రెండు నిమిషాలపాటు మావైపు చూచింది.

చెట్టంత మగాళ్ళం దోషుల్లా ఆమెముందు నిలబడవలసివచ్చింది. ఇలాంటి గతిపట్టినందుకు నాకు ఆక్రోశంతో కన్నీళ్లు తిరిగాయి. బిత్తరగా నిలబడి చూస్తున్న బిడుస్నరడుగుల అందం సునీత నాకో పిశాచంలా కనబడింది. ఈ దెయ్యం మూలంగా నేగా ఆప్త మిత్రులం ముగ్గురం ఈ టంగళాలో దారుణంగా తన్నుకోవడానికి సిద్ధపడ్డాం! అసలు ఎంత సిగ్గుమాలింది కాకపోతే మగవాళ్లున్న బంగళాలో మకాం చేయడానికి తయారవుతుంది! సభ్యతని దూరంగానెట్టి అమానుషంగా ఆవిడ్ని మనసులోనే దుయ్యబట్టాను.

సునీత యింకా దగ్గరికొచ్చి మా ముగ్గురిచేతులూ కలిపి చొరవగా తన చేతిలోకి తీసుకుంది.

వెచ్చగా. మెత్తగావున్న ఆస్పర్శ నాకు హాయిని కలిగించకపోగా, షాక్ కొట్టినట్లనిపించి గభాల్న చెయ్యి లాగేసుకోబోయాను.

ఇదేం ఓడాద్బు!

నా చేయిని వదిలకుండా మరింత గట్టిగా పట్టుకొని మెత్తగా నవ్వింది.

"ఈ యుద్ధం నాగురించే కదూ!"

ముగ్గురం కాదన్నట్లు తలడ్డంగా ఊపాం.

ఎవరికి వాళ్ళం మా పెద్దోపిత్వాన్ని బుజువు చేసుకుంటూ ఎదుటివాడి అమానుషత్వాన్ని వెల్లడించి. ఇదంతా ఆమెగారి రక్షణకోసమే యింత సాహసానికి ఒడిగట్టాం అని చెబుదామనుకున్నాం. ఏదీ! ఒక్కడికీ నోటంట మాటరాదే! ముడుచుకుపోయిన ముఖాలతో నిలబడ్డ ఆ దృశ్యం గుర్తొస్తే యిప్పటికీ నవ్వొస్తుంది.

"ఇలా జరుగుతుందని నాకు ముందే తెలుసు. అందుకే ఏ భయమూ లేకుండా వచ్చి నిశ్చింతగా నిద్రపోయాను. కాకపోతే వ్యవహారం తన్నుకునేంతవరకూ మాత్రం వస్తుందనుకోలేదు." అంది సునీత

"మీరు పొరబడుతున్నారు." మళ్ళీ క్రొత్తగా ఈ నేరాన్ని నెత్తిమీద వేసుకోలేక ముగ్గురమీ ఒక్కసారే అరిచాం.

సునీత నవ్వుతూ "ఏం పొరబడ్డేదు. మీ ముగ్గురూ చాల మంచి మనుషులు. కాని మీమీద మీ కున్నంత విశ్వాసం ఎదుటివాళ్ళమీద లేదు. మీరందరు మగాళ్ళలాంటివాళ్ళు కారు. కాబట్టే ఎదుటివాడి మూలంగా నా కేప్రమాదం వాటిల్లుతుందో అని. నా రక్షణనిమిత్తం నిద్రమానుకుని మరీ కాపు కాశారు ఇదంతా నా అదృష్టం. మీరేం సిగ్గుపడనక్కర లేదు. మీలో సంస్కారం మరీ ఎక్కువగా వుండడం మూలాన ఒకమ్మాయిని గురించిన అదుర్దాలో దెబ్బలాటలోకి దిగారు. అబ్బ అందరు మగవారూ యిలాంటి వారైతే! ...

ఆ కంఠంలో ధ్వనించేది హేళనో, ప్రశంసో నా కర్థం కాలేదు లాభం లేదు. ఎంతసేపిలా నేరస్థుల్లా తలలొంచుకుని నిలబడి వుండాలి? తీవ్రంగా సమాధానం చెప్పి నోరు మూయించాలని తలపైకెత్తాను.

సునీత సుతారంగా నవ్వి నా ఒక్కడి చేతినీ తన ఎడం చేత్తో నొక్కింది.

ఆ కళ్ళు నన్ను ప్రత్యేకంగా గమనిస్తున్నాయని పసిగట్టాను. ముగ్గురు దొంగల్లో ఒకడ్ని బహువచన ప్రయోగం చేస్తూ, మర్యాదగా పిలుస్తున్న

వ్వుడు కలిగే విస్మయం లాంటిదే కలిగిం దప్పుడు నాకు.

"ఆ ముసలాడు లేచినట్టయితే వూళ్ళో వాళ్ళందరినీ పోగేసుకొచ్చేవాడు. ఇంత గొడవ జరిగినా మెలకువ రాకపోవడం మన అదృష్టం. వెళ్ళి నిద్రపోండి. ఈ ఒక్కరాత్రిని మీరు మర్చిపోగలిగితే. మళ్ళీ ఎప్పటి ప్రాణమిత్రులై పోతారు." ఓదార్చింది సునీత.

మా ముగ్గురి చేతులూ వదిలి తన గదివైపు నడిచిపోతూ, గుమ్మందగ్గర ఆగి వెనక్కి తిరిగింది. బొమ్మల్లా నిలబడి చూస్తున్న మా వైపు-లోపలికెళ్ళమన్నట్టు చెయ్యి ఊపి, నవ్వింది. అబ్బ! ఎంత అందంగా నవ్విందనుకున్నారు. సృష్టిలో వెన్నెల నంతటినీ, వికసించే పూవుల కాంతి నంతటినీ-ఆ చిన్న నవ్వులో ఎలా యిముడ్చుకుందో?

"బాగా బోర్ కొట్టివుండాలి నా కథ" ప్రసాద్ కథ ముగించి మిత్రులవైపు చూశాడు.

"చాలా బాగుంది. దాదాపు ఊపిరి బిగబట్టి. ఏమాత్రం కదలకుండా, శ్రద్ధగా విన్నాం" శివరాం మెచ్చుకుంటూ అన్నాడు.

"ఆ తర్వాత? ఆ తర్వాతేం జరగలేదా?"

"ఆ తర్వాత కథమీదంతగా మీకు ఆసక్తి కలిగిందంటే నేను కథ బాగా చెప్పాననే అనుకోవాలి. ఆ తరువాత ఆ వీరనారిని. ముగ్గురు మగధీరుల్నీ తన తెలివి తేటలతో ఫూల్సుచేసిన ఆ లలనామణి ధైర్య సాహసాలకి మెచ్చి, అదృష్ట దేవత కరుణించగా-ఆమె సమ్మతితోనే వివాహం చేసుకున్నాను."

"మార్వలెస్" రాజారావ్ ఆనందం పట్టలేక చప్పట్లు చరిచాడు.

ప్రసాద్ జాలిగా నవ్వాడు.

ప్రసాద్‌కి సిగరెట్ అందిస్తూ యింకేమయినా చెబితే బాగుండు నన్నట్టు చూశాడు శివరాం.

"కాని! సునీత నాకు చాలా దూరంగా వెళ్ళిపోయింది. సునీతను చూడాలనే కోరిక కలిగినా చూడలేను."

శివరాంతో పాటు అందరూ బరువుగా నిట్టూర్చారు. ప్రసాద్ కళ్ళు అనుక్షణం రేడియో మీదున్న ఆ ఫోటోవైపుకు యెందుకు తిరుగుతాయో యిప్పుడు బాగా అర్థమయ్యింది వారికి. మిత్రుడికి సంభవించిన యీ ట్రాజడీని భరించలేకపోయారు.

"ఇదే కథయితే చాలా గొప్పగావుండేది. జీవితంలో యిలాంటి విషాదాలు భరిస్తూ బ్రతకడం చాలా కష్టం-" రాజారావు సానుభూతి నిండిన కంఠంతో అన్నాడు.

తలుపెవరో దబ దబా బాదుతున్నారు. పేక కలపమని చెప్పి ప్రసాద్ తలుపు తీయడానికి వెళ్ళాడు.

నవ్వు మొహంతో తిరిగి వచ్చి చేతిలో వున్న టెలిగ్రాం ఫారమ్ వాళ్ళముందికి విసిరేశాడు ప్రసాద్.

"ఎరైవింగ్-మండే మెయిల్- సునీత."

జయరాం ఆశ్చర్యంతో కాసేపు ప్రసాద్ వంక చూసి - "కథెక్కడ ట్విస్టు తిరిగిందిరా? నాకేం అర్థమవటంలేదు" అన్నాడు అసహనంగా.

"స్వతంత్ర భావాలుగల ఆధునిక స్త్రీ సునీత! నాకంతగా యిష్టంలేకపోయినా, కలకత్తాలో లెక్చరర్‌గా పనిచేస్తోందని చెప్పకపోవడం పొరబాటే. ఉద్యోగానికి రిజైన్చి వచ్చేస్తోందిప్పుడు"

ఆ నాటి సాయంత్రం ఇళ్ళకు వెళ్ళబోయే ముందు ఆ రోజు అంత చక్కగా గడిచేట్టు చేసినందుకు మరీ మరీ అభినందించి [illegible] దగ్గరికి నడిచారు మిత్రులందరూ. ★

# అధికారోపనిషత్

పదవి దాహపుతీపు
మదిరాసవవు కైపు
ఎదను నాటెను "గ్రూపు"
తెలయంచు క్రొన్నేర్పు.

లలితకళలను మించు
లావణ్య మనిపించు
వంచనల మరిపించు
వాగ్ధాటిలో ముంచు.

తాంత్రికము, మాంత్రికము
ప్రాంతీయ కుత్సితము
అధికార పొంతనము
లాకట్టుకొని మనము.

కులము వారలకట్టు
కూటాలలో గుట్టు
మంత్రి పదవికి పట్టు
మర్మమని కనిపెట్టు.

పొందైన "రికమండు"
విందులను "కాంపౌండు"
కొందరికి "బ్యాగ్రౌండు"
కుందనపు కొమ్ముండు.

ఛద్మ వేషపు తళుకు
జనత పేరను పలుకు
చిరునవ్వులను చిలుకు
చిద్విలాసము లొలుకు

త్యాగముల కీర్తించు
"స్లోగన్లు" వల్లించు
రాగరక్తిని మించు
భోగాల తనియించు.

సర్వజ్ఞతను చాటు
సభలన్నిటను చోటు
సంతరించును దీటు
సరిరాని తెరువాటు.

వాగ్దానముల కుప్ప
వందిమాగధు లొప్ప
సాధించుటే గొప్ప
సాహసంబది యప్ప.

దౌర్జన్య భుజబలము
ధనముతో లోగొనుము
ఎన్నికలలో జయము
వెన్నాడుటే నిజము.

హత్యలును, దోపిడులు
అరివర్గ మిరసలు
ఆశ్రితుల దక్షిణలు
అనునిత్యమౌ పనులు.

జంత్రీ భజంత్రీలు
జాతీయ లాపాలు
సామిభి కుల మేలు
సాధించుటే చాలు.

మచ్చుమందుల మత్తు
మానవునిలో విత్తు
చైతన్యముల పొత్తు
చేరగావాపత్తు.

అగ్రనాయకు డాసి
అర్చనలు బహుజేసి
విగ్రహాలను వేసి
విర్రవీగుట వాసి.

కష్టజీవుల జూచి
కన్నీరు పలపోసి
మిన్నగా నటియించి
చెన్నెరుగుటది మంచి.

లేనిదే యున్నటుల
కానిదే యౌనటుల
కాకథల బులిపెములు
కమనీయ కల్పనలు.

ఊకదంపుడు మూక
లున్నచో యేర్వాక
కేకలే మినుసోకి
రాగలదు పెనువాక.

డాబుదర్పపు కోట
దంభాల పెనుమూట
పేదమూల్గల వేట
పెదవిందుల తోట.

ఆశయాలను కొన్ని
అద్భుతాలను పన్ని
చిత్తు జేసితివన్న
చీకుచింతలు సున్న.

రాజ్యశ్యాలక పదవి
రమ్యమైనది యొదవి
హాటము బలిసిన తెలివి
ప్రజల నెత్తిన కొరివి.

—రావెళ్ళ వేంకటరామారావు